RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 12 | మంగళవారం 5 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## విజయ్ గెలుపును ముందే చెప్పిన ప్రశాంత్ కిషోర్

తమిళనాడులో విజయ్ టీవీకే 98 నుంచి 120 సీట్లు గెలుస్తుందని గత ఏడాది మార్చిలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ముందే జోస్యం చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ తాజాగా సునామీ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన గెలుపు ఖాయమని ఏడాది క్రితమే ప్రశాంత్ కిషోర్ చెప్పిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'ఈ వీడియో దాచి పెట్టుకోండి. ఫలితాల తరువాత ప్లే చేయండి' అని ఆ వీడియోలో ప్రశాంత్ కిషోర్ సవాలు విసిరారు..

2



## దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది: బండి సంజయ్

పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. ఈరోజు (సోమవారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

2



## బీఆర్ఎస్ నేతల ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు.. సీఎంపై కేటీఆర్ ధ్వజం

సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మన్నె క్రిశాంక్‌ని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ధ్వజమెత్తారు. ఆయనపై 35 కేసులు పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు.

## ఐదు రాష్ట్రాల ఫలితాల వేళ

# ప్రధాని మోదీ ఆసక్తికర పోస్ట్..

వివరాలు 2లో..



### నైపుణ్యం, కృషి, కరుణపై సందేశం

### ఇవి జీవితంలో మనుషులకు అద్భుతమైన శక్తులు

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్టు రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రధాని




మోదీ తన ట్వీట్‌లో నైపుణ్యం, కృషి, కరుణ వంటి విలువల ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. ఇవి జీవితంలో మనుషులకు అద్భుతమైన శక్తులుగా పనిచేస్తాయని మోదీ పేర్కొన్నారు. ప్రతి సవాలును అధిగమించడమే కాకుండా, లక్ష్యాలను సాధించడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయని ప్రధాని అభిప్రాయపడ్డారు.

## రేవంత్ ప్రభుత్వాన్ని

# ఉక్కిరిబిక్కిరి చేస్తాం

- ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం
- ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదు
- సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం
- సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు
- తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు
- సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు.

వార్త 2లో

## వెస్ట్ బెంగాల్ సీఎం రేసులో బీజేపీ

# దిగ్గజాలు.. సువేందు అధికారి, దిలీప్ ఘోష్!

2 లో..



2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ చరిత్రాత్మక విజయం దిశగా దూసుకుపోతున్న తరుణంలో, తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా సమాచారం ప్రకారం, ముఖ్యమంత్రి పీఠం కోసం బీజేపీలో ప్రధానంగా ఇద్దరు నేతల పేర్లు వినిపిస్తున్నాయి ఒకరు.. సువేందు అధికారి మరొకరు దిలీప్ ఘోష్.ప్రస్తుత ప్రతిపక్ష నేత సువేందు అధికారి ముఖ్యమంత్రి పదవికి రేసులో మొదటి వరుసలో ఉన్నారు. మమతా బెనర్జీని ఆమె సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో సవాలు చేసి, గట్టి పోటీని ఇచ్చారు.

## ఆ విధంగానే ఓట్లను

# దొంగలించారు: మమతా

2

ఈ ఎన్నికల్లో టిఎంసి గెలవబోతుందని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి టిఎంసినే విజేతగా నిలుస్తుందని అన్నారు. ఎన్నికల ఫలితాల సరళిపై మమతా బెనర్జీ స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. చాలా చోట్ల 14 నుంచి 18 రౌండ్ల వరకు లెక్కింపు కొనసాగుతుందని, ఓట్ల లెక్కింపు కేంద్రాల నుంచి టిఎంసి నేతలు వెళ్లొద్దని సూచించారు.



## సోషల్ మీడియాలో యాష్ ట్యాగ్

# టివికె విజయ్ ట్రెండింగ్

చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తమిళనాడులో నటుడు విజయ్ దళపతి పార్టీ టివికె ఆధిక్యంలో కొనసా గుతోంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ 104 సీట్లలో ఆధిక్యం లో ఉంది. సోషల్ మీడియాలో యాష్ ట్యాగ్ టివికె విజయ్ ట్రెండింగ్‌లో ఉంది. తమిళనాడులో టివికె (104), డిఎంకె(58), అన్నాడిఎంకె(72) స్థానాలలో ఆధిక్యంలో ఉన్నాయి. తమిళనాడులో అతడి పెద్ద పార్టీగా టివికె అవతరించింది. డిఎంకె కూటమి మూడో స్థానానికి పరిమితమైంది. ముఖ్యమంత్రి స్టాలిన్, ఆయన తనయుడు ఉదయనిధి స్టాలిన్‌లు వెనుకంజలో ఉన్నారు. ట్విట్టర్‌లో యాస్ ట్యాగ్ లు ఎలక్షన్ రిజల్ట్, తలపతి, త్రిష, హిమంతాబుల్డోజడ్ కాంగ్రెస్, జన నయగన్ అనే ట్యాగ్స్ ట్రెండింగ్‌లో ఉన్నాయి.



2



## సిఎం స్టాలిన్‌కు తమిళ ప్రజలు బిగ్ షాక్.. టివికె అభ్యర్థి చేతిలో ఓటమి

# ఐదు రాష్ట్రాల ఫలితాల వేళ ప్రధాని మోదీ ఆసక్తికర పోస్ట్..

## విజయ్ గెలుపును ముందే చెప్పిన ప్రశాంత్ కిషోర్

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడులో విజయ్ టీవీకే 98 నుంచి 120 సీట్లు గెలుస్తుందని గత ఏడాది మార్చిలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ముందే జోస్యం చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ తాజాగా సునామీ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన గెలుపు ఖాయమని ఏడాది క్రితమే ప్రశాంత్ కిషోర్ చెప్పిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'ఈ వీడియో దాచి పెట్టుకోండి. ఫలితాల తరువాత ప్లే చేయండి' అని ఆ వీడియోలో ప్రశాంత్ కిషోర్ సవాలు విసిరారు..ప్రశాంత్ కిషోర్ గత ఏడాది మార్చిలో తంతి టీవీ ఇంటర్వ్యూ ఇచ్చారు. టీవీకే ఆవిర్భావం జరిగి అప్పటికి ఏడాది అయింది. తమిళ సూపర్‌స్టార్, టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ విజయా వకాశాలపై అడిగిన ప్రశ్నకు ప్రశాంత్ కిషోర్ సూటిగా సమాధానమిచ్చారు. విజయ్ ఒంటరిగా ఎన్నికల బరిలోకి వెళ్లాలని పట్టుదలగా ఉన్నారని, అందులో మార్పు ఉంటుందని తాను అనుకోనని చెప్పారు. ఒంటిరిగా ఎన్నికల్లోకి వెళ్తే తమిళనాడులో ఆయన విజయం సాధిస్తారని అన్నారు. విజయానికి అవసరమైన 118 సీట్ల కంటే ఎక్కువే సాధిస్తారని పేర్కొన్నారు. 'ఈ వీడియోను దాచిపెట్టుకోండి... ఫలితాల తరువాత ప్లే చేయండి' అని కూడా ఆయన ఢంకా బజాయించారు.ప్రశాంత్ కిషోర్ 'ఐ-ప్యాక్' పొలిటికల్ స్ట్రాటజీ సంస్థ తమిళనా డులో టీవీకేతో కలిసి పనిచేసిందనే వార్తలు కూడా వచ్చాయి. విజయ్‌తో ఉన్న అసోసియేషన్‌ను ఆ ఇంటర్వ్యూలో ప్రశ్నించినప్పుడు, తాము రాజకీయ సహచరుల కంటే మంచి మిత్రులమని అన్నారు. ఐదేళ్ల క్రితం తొలిసారి తాము మాట్లాడుకున్నామని, ఆయనకు తాను రాజకీయ సలహాదారు కాదని, సిద్ధాంతాలు, విలువలపై అభిప్రాయాలు పంచుకుంటూ ఉంటామని చెప్పారు.

## రేవంత్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాం

ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదు

సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం

సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు

తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు

సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

సంగారెడ్డి, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు.సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు.సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు కేటీఆర్. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రకటించారు.

## దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది: బండి సంజయ్

కరీంనగర్, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించా రు. ఈరోజు (సోమవారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు.

## బీఆర్ఎస్ నేతల ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు.. సీఎంపై కేటీఆర్ ధ్వజం

సంగారెడ్డి,

సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మన్నే క్రిశాంక్‌ని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ధ్వజమెత్తారు. ఆయనపై 35 కేసులు పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్, సోషల్ మీడియాపై పెట్టిన శ్రద్ధలో ఒక్క పైసా అయిన.. సీఎం శాంతిభద్రతలపై దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు. ఈరోజు (సోమవారం) కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలుకు కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేరుకున్నారు. జైల్లో ఉన్న మన్నే క్రిశాంక్‌తో వారు ములాఖత్ అయ్యారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కేపీ వివేకానంద్, పాడి కౌశిక్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. నిన్న(ఆదివారం) కరీంనగర్‌లో పట్టపగలు జ్యువెలరీ షాపులో దాడి జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్‌కు పరువు, సిగ్గు అనేవి లేవని విమర్శించారు. తమ నేతలపై పోలీసులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని ధ్వజమె త్తారు. పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రైవేటు ఆర్మీలా పని చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు, జర్నలిస్టుల ఫోన్లను పోలీసులు హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. తాము ఎవరెవరితో మాట్లాడుతున్నారో తెలుసుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టాలని కేటీఆర్ కోరారు.

## నైపుణ్యం, కృషి, కరుణపై సందేశం

ఇవి జీవితంలో మనుషులకు అద్భుతమైన శక్తులు

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వేళ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్టు రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రధాని మోదీ తన ట్వీట్‌లో నైపుణ్యం, కృషి, కరుణ వంటి విలువల ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. ఇవి జీవితంలో మనుషులకు అద్భుతమైన శక్తులుగా పనిచేస్తాయని మోదీ పేర్కొన్నారు. ప్రతి సవాలును అధిగమించడమే కాకుండా, లక్ష్యాలను సాధించడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయని ప్రధాని అభిప్రాయపడ్డారు.




ప్రధాని మోదీ పోస్ట్‌పై ఆసక్తి..

'నైపుణ్యం, శ్రద్ధ, కరుణ అనేవి మన జీవితంలోని అద్భుతమైన శక్తులు. వాటి ద్వారా మనం ప్రతి సవాలును అధిగమించడమే కాకుండా, అవి మన లక్ష్యాలను సాధించడానికి కూడా సహాయపడతాయి' అని ప్రధాని వ్యాఖ్యానించారు. సమర్థునికి భారం ఎవరు?, శ్రద్ధగలవారికి ఏది దూరంగా ఉంటుం ది? బాగా చదువుకున్నవారికి ఏది అపరిచితంగా ఉంటుంది? అని మోదీ ప్రశ్నించారు. నైపుణ్యం, కృషి, కరుణ వంటి విలువలపై ప్రధాని మోదీ ఇచ్చిన సందేశం ప్రజల్లో విభిన్న రీతుల్లో చర్చకు దారితీస్తోంది. మోదీ సందేశంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వస్తున్నాయి. కొందరు ఇది ప్రేరణాత్మక సందేశమని స్వాగతించగా, మరికొందరు ఎన్నికల ఫలితాల వేళ ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ సంకేతాలను సూచించవచ్చని అభిప్రాయపడుతున్నారు.

## వెస్ట్ బెంగాల్ సీఎం రేసులో బీజేపీ దిగ్గజాలు.. సువేందు అధికారి, దిలీప్ ఘోష్!

కోల్‌కతా, అన్వేషనేత్రం ప్రతినిధి

2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ చరిత్రాత్మక విజయం దిశగా దూసుకుపోతున్న తరుణంలో, తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా సమాచారం ప్రకారం, ముఖ్యమంత్రి పీఠం కోసం బీజేపీలో ప్రధానంగా ఇద్దరు నేతల పేర్లు వినిపిస్తున్నాయి ఒకరు.. సువేందు అధికారి మరొకరు దిలీప్ ఘోష్.ప్రస్తుత ప్రతిపక్ష నేత సువేందు అధికారి ముఖ్యమంత్రి పదవికి రేసులో మొదటి వరుసలో ఉన్నారు. మమతా బెనర్జీని ఆమె సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో సవాలు చేసి, గట్టి పోటీని ఇచ్చారు. నందిగ్రామ్‌లో గతంలో మమతను ఓడించడం, రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలపై పట్టు, దూకుడుగా ఉండే రాజకీయ శైలి ఆయనకు కలిసొచ్చే అంశాలు. ఎన్నికల ప్రచారంలో హిందూ ఓట్ల ఏకీకరణలో ఆయన కీలక పాత్ర పోషించారు.

### దిలీప్ ఘోష్: అట్టడుగు స్థాయి నేత

బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత దిలీప్ ఘోష్ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి బలమైన పోటీదారుగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఆయన ఖరగ్‌పూర్ సదర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆర్ఎస్ఎస్ (=ూూ) మూలాలు ఉండటం, రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసిన అనుభవం ఆయనకు అండగా ఉన్నాయి. 'సన్ ఆఫ్ ది సాయిల్' (స్థానిక నేత)గా ప్రజల్లో ఆయనకున్న గుర్తింపు బీజేపీ అధిష్ఠానాన్ని ఆలోచింపజేస్తోంది.

### మరికొందరు అభ్యర్థులు

ఈ ఇద్దరితో పాటు మరికొందరు సీనియర్ నేతల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా, అధిష్ఠానం ఎవరైనా ఊహించని పేరును తెరపైకి తెచ్చే అవకాశం కూడా లేకపోలేదు.

## సిఎం స్టాలిన్ కు తమిళ ప్రజలు బిగ్ షాక్.. టివికె అభ్యర్థి చేతిలో ఓటమి

డిఎంకె అధినేత, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కు తమిళ ప్రజలు బిగ్ షాకిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొళత్తూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన స్టాలిన్ ఓటమిపాలయ్యారు. కొళత్తూరులో సిఎం స్టాలిన్ పై టివికె అభ్యర్థి వివిఎస్ బాబు గెలుపొందారు. మరోవైపు, చేపాక్ నుంచి పోటీ చేసిన ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. కాగా, టివికె విజయ్.. తమిళనాడు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించారు. అసెంబ్లీ ఎన్నికల బరి లోకి దిగిన తొలిసారే అధికారం దిశగా దూసుకుపోతోంది. వందకు పైగా స్థానాల్లో టవికె ముందంజలో కొనసాగుతోంది. దీంతో విజయ్.. ముఖ్యమంత్రిగా తమిళనాడులో చక్రం తిప్పనున్నాడు.

## ఆ విధంగానే ఓట్లను దొంగలించారు: మమతా

పశ్చిమ బెంగాల్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఈ ఎన్నికల్లో టిఎంసి గెలవబోతుందని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి టిఎంసినే విజేతగా నిలుస్తుందని అన్నారు. ఎన్నికల ఫలితాల సరళిపై మమతా బెనర్జీ స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. చాలా చోట్ల 14 నుంచి 18 రౌండ్ల వరకు లెక్కింపు కొనసాగుతుందని, ఓట్ల లెక్కింపు కేంద్రాల నుంచి టిఎంసి నేతలు వెళ్లొద్దని సూచించారు. ఇప్పటి వరకు 2నుంచి 4 రౌండ్ల లెక్కింపే జరిగిందని, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి టిఎంసినే విజేతగా నిలుస్తుందని తెలియజేశారు. కార్యకర్తలెవరూ భయపడాల్సిన పనిలేదని, పథకం ప్రకారమే బిజెపి ఆధిక్యంలో ఉన్నట్లు చూపుతున్నారని విమర్శించారు. చాలా కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ఆపేశారని, టిఎంసి నేతలను కేంద్ర బలగాలు వేధిస్తున్నాయని మండిపడ్డారు. సర్ ఆధారంగా ఓట్లు దొంగిలించే ప్రయత్నం జరిగిందని, టిఎంసి వందకు పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నా ప్రకటించట్లేదని ధ్వజమెత్తారు. అన్నీ తప్పుడు లెక్కలు చెబుతున్నారని, ఓట్ల లెక్కింపుతో ఇసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బలగాలు.. ఇసితో కలిసి పనిచేస్తున్నాయని మమతా బెనర్జీ దుయ్యబట్టారు.

## మూడు రాష్ట్రాల్లో విజయం దిశగా బీజేపీ.. అంబరాన్ని అంటుతున్న సంబరాలు..




కోల్‌కతా: అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయం దిశగా బీజేపీ దూసుకెళ్తోంది. అస్సాంలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీనే విజయ ఢంకా మోగించగా.. తాజాగా మూడోసారి విజయకేతనం ఎగరవేస్తోంది. మొత్తం 126 స్థానాలకు గాను బీజేపీ 99 స్థానాల్లో ఆధిక్యం కనబరుస్తోంది. పశ్చిమ బెంగాల్‌లోనూ కమలం పార్టీ సత్తా చాటుతోంది. మొత్తం 294 స్థానాలకు గాను 197 సీట్లలో బీజేపీ ముందంజలో ఉంది.మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ కేవలం 93 స్థానాల్లోనే ఆధిక్యం ప్రదర్శిస్తోంది. దీంతో పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. ఈ సందర్భంగా అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో, అలాగే దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. కాషాయ దుస్తుల్లో రోడ్లపైకి వచ్చిన ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డీజే పాటలకు నృత్యాలు చేస్తూ రంగులు పూసుకుంటున్నారు. స్వీట్లు తినిపించుకుంటూ, టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకుంటున్నారు.ముఖ్యంగా కోల్‌కతాలోని పార్టీ ప్రధాన కార్యాలయం వద్దకు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రస్థాయి నేతలూ అక్కడే ఉన్నారు. కాషాయ వస్త్రాలు ధరించిన వారంతా సంప్రదాయ బెంగాలీ సంగీతానికి నృత్యాలు చేస్తున్నారు. హౌరా వంతెన వద్దకు భారీగా చేరుకున్న కమలం శ్రేణులు జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

## త్రిష.. హారతి అందుకేనా..

సౌత్ అగ్ర కథానాయిక త్రిష ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నారు. ఓ పక్క ఆమె చేస్తున్న వరుస చిత్రాలు, మరో పక్క టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్ ఎన్నికల ఫలితాల నేపథ్యంతో త్రిష పేరు ట్రెండింగ్‌లో ఉందిసౌత్ అగ్ర కథానాయిక త్రిష ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నారు. ఓ పక్క ఆమె చేస్తున్న వరుస చిత్రాలు, మరో పక్క టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్ ఎన్నికల ఫలితాల నేపథ్యంతో త్రిష పేరు ట్రెండింగ్‌లో ఉంది. దానికి తోడు త్రిష హారతి పళ్లెంతో ఉన్న ఫొటో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హీరో విజయ్ మంచి జోరు చూపిస్తున్నారు. విజయం ఆయనదేనంటూ అభిమానులు దీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో త్రిష హారతి పళ్లెంతో ట్రెడిషనల్‌గా కనిపిస్తూ ఓ ఫొటో బయటకు రావడంతో 'విజయంతో రాబోతున్న విజయ్‌కు హారతి ఇవ్వడానికి త్రిష రెడీ' అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.అయితే ఆ ఫొటో చిరంజీవి హీరోగా నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలోనిది. ఇందులో త్రిష అవని పాత్ర పోషిస్తున్నారు. సోమవారం త్రిష పుట్టినరోజు సందర్భంగా విశ్వంభర చిత్రంలోని ఆమె లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'మీరు విశ్వంభర' చిత్రంలో నటించడం వల్ల ఈ ప్రాజెక్ట్ మరింత ప్రత్యేకంగా మారింది. మెగా మాస్ సినిమా కోసం ఫ్యాన్స్ వెయిట్ ఉండాలి' అని దర్శకుడు ట్వీట్ చేశారు. ఇది కాకుండా త్రిష తమిళంలో సూర్య సరసన 'కరుప్పు' చిత్రంలో నటిస్తున్నారు. తెలుగులో 'వీరభద్రుడు' టైటిల్‌తో విడుదల కానుంది. ఈ సినిమా నుంచి కూడా త్రిష లుక్‌ను విడుదల చేశారు. ఆర్‌జే బాలాజీ ఈ చిత్రానికి దర్శకుడు.



అన్వేషనేత్రం

# రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్

రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్




తెలంగాణ : రూ.లక్ష లంచం తీసుకుంటూ ఓ అవినీతి అధికారిని ఏసీబీకి పట్టుబడింది. బోరబండ +నవీజ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీలత ఇంటి నిర్మాణ అనుమతి ఫైల్ క్లియర్ చేసేందుకు బాధితుడి నుండి రూ.5 లక్షల లంచం డిమాండ్ చేసింది. అందులో భాగంగా రూ.లక్ష తీసుకుంటుండగా ూజదీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమెను అరెస్టు చేసి, కేసు నమోదు చేశారు.



దేశం లోనే తొలి ప్రయత్నం లోనే ముఖ్య మంత్రి అయిన మాదిగ జాతి ముద్దు బిడ్డ విజయ్ దలపతి శుభాకాంక్షలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ తెలంగాణ రాష్ట్రం

# విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులలో జరిగిన అక్రమాలపై విచారణకు సంబంధించిన కమిషన్ నివేదికను కేంద్ర దర్యాప్తు సంస్థ కు అప్పగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.



విద్యుత్తు కొనుగోళ్లతో పాటు భద్రాద్రి, యాదాద్రి విద్యుత్తు ప్లాంట్లలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై ప్రభుత్వం విచారణ కమిషన్ను ఏర్పాటు చేసింది. 2024 మార్చి 14వ తేదీన కమిషన్స్ ఆఫ్ ఇన్క్వైరీ చట్టం ప్రకారం రిటైర్డ్ జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు 2024 జులైలో ఆయన విచారణ నుంచి తప్పుకోవటంతో జస్టిస్ మదన్ బి. లోకూర్‌ను కమిషన్‌గా నియమించారు.

2024 అక్టోబర్లో కమిషన్ మొత్తం 114 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అనంతరం 2025 జనవరి 4వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నివేదికపై తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించింది. నివేదికను పరిశీలించిన అడ్వకేట్ జనరల్ తన సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారు.

వాటన్నింటినీ ఈ రోజు కేబినేట్ చర్చించింది. ప్రధానంగా అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఈ కేసులో ఉన్నాయి. అందుకే నిష్పాక్షిక దర్యాప్తు జరిపేందుకు సీబీఐ విచారణ అప్పగించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

2. రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మార్కెట్ విలువల రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈనెల చివరి వారంలో సవరించిన విలువలు అమల్లోకి వస్తాయి. వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తితో ఉన్నారు. ధర పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందిస్తున్నారు. దీంతో పాటు వాస్తవంగా మార్కెట్ లో ఉన్న ధరలతో పోలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన భూముల ధరలు భారీగా వ్యత్యాసమున్నాయి. అందుకు శాస్త్రీయ పద్ధతి అనుసరించి ఈ ధరలను సవరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ?జిల్లాల్లో ఉండే మార్కెట్ విలువల రివిజన్ కమిటీలు అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని విలువలను సవరిస్తుంది. ?

3. హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించే వెసులుబాటు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. వారికి ఇప్పుడున్న భూముల ధరలే వర్తిస్తాయి. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది.

4. నిన్న అకాల వర్షాలతో వివిధ జిల్లాల్లో పంటలు, పంట ఉత్పత్తులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం అందింది. వెంటనే ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రులు బాధ్యత తీసుకుని వివరాలు తెప్పించుకుని రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. 5. నల్గొండ–రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డుకు అప్పగించే ఎంవోయూకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో నల్గొండ– రంగారెడ్డి మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ ( చీూ=హీూజ) కు సంబంధించిన పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్డీడీబీ నిర్వహిస్తుంది. 6. తెలంగాణలో 9 జిల్లాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. పైలెట్ పద్ధతిన 18 చోట్ల ఈ సోలార్ జనరేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దాదాపు రూ.66.50 కోట్లతో 19 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులను అమలు చేసేందుకు ఆమోదం తెలిపింది. 7. క్యూర్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్లలో పెండింగ్ లో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పన్నులను క్లియర్ చేరుకునేందుకు వన్ టైమ్ సెటిల్ మెంట్ ( ూఖూ) వెసులుబాటు కల్పించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 5864 కోట్ల బకాయిలున్నాయి. జరిమానాలు, వడ్డీలన్నీ మినహాయించి వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా రూ.1686 కోట్లు వస్తాయని అంచనా వేసింది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోనే వన్ టైమ్ సెటిల్మెంట్ పై ఈ బకాయిలు వసూలు చేసుకోవాలని మున్సిపల్ శాఖను ఆదేశించింది. హైదరాబాద్ జల మండలికి ఇవ్వాల్సిన నీటి బకాయిలను కూడా సర్దుబాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. 8. ఖమ్మం జిల్లా కామేపల్లి వద్ద బుగ్గవాగు నుంచి లెఫ్ట్ ఫ్లడ్ ఫ్లో కాలువ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖమ్మం జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు నీరు అందించనున్నారు. 9. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలు (అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్లు), పాలిటెక్నిక్లు, టీ శాట్ ను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే గొడుగు కింద ఉంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన యాక్షన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 10. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్ నగర్లో ఆధునిక కూరగాయల మార్కెట్ కోసం 42 ఎకరాల భూమి కేటాయించేందుకు రాష్ట్ర మంత్రివర్గం తెలిపింది.

# యువ అడ్వకేట్ దంపతులను ఆశీర్వదించిన ూఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్????



నాగార్జునసాగర్ నియోజకవర్గం

తిరుమలగిరి సాగర్ మండలం గర్కనేట్ తండ కి చెందిన బాణావత్ దేవులా నాయక్ –విజయ గార్ల కుమారుడు రంగారెడ్డి జిల్లా కోర్టు యువ అడ్వకేట్స్ చి" శ్రీను నాయక్ –మౌనిక గార్ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించి... చతిరుమలగిరి సాగర్ మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పాతనబోయిన పెద్ద సైదయ్య –యాదమ్మ గార్ల కుమారుడు చి"మణికంఠ –శ్రీలేఖ గార్ల వివాహమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ూఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు

ఈ కార్యక్రమంలో వారితో పాటు శిల్గాపురం సర్పంచ్ కమ్మంపాటి శ్రీను, కొంపల్లి సర్పంచ్ జంగాల రవీందర్, గర్క్ నేట్ తండ బాలు నాయక్ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ రాకేష్ నాయక్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, వార్డు మెంబర్ హనుమా నాయక్, యువ నాయకులు బాణావత్ బాలు నాయక్, బ్యాంక్ అఫ్ బరోడా ఉద్యోగి మహేష్ నాయక్, యువ నాయకులు రెడ్యా నాయక్, రామావత్ బాలకృష్ణ పట్నాయక్, మహేష్, కొర్రపిడత మల్లయ్య యాదవ్,రావుల రాము యాదవ్, మన్నెం కోటి, గంగుల లింగస్వామి, ముని నాయక్, శశి గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 5 లక్షల విలువ గల 3 ఎల్వోసిలను మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామనికి చెందిన పిట్ల స్రవంతి

అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేలు, కథలాపూర్ మండలం ఇప్పపల్లి గ్రామనికి చెందిన గాంధీ నగర్ కు చెందిన గంధోజ్ చంద్ర ప్రకాశ్ కు 2 లక్షల 50 వేలు,ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు




తమిళనాడు ూఎఖ పార్టీ విజయం యావత్ భారత్ దళిత జాతి మాదిగ బిడ్డ పట్టంకట్టడం జామ్మ బావంతుడు గుర్తుకు వస్తున్నడు

వాళ్ళ పూర్వికులది చిత్తూరు జిల్లా వాళ్ళ చంద్రశేఖర్ మాదిగ బిడ్డ వీళ్ళ తాత మంద్రాస్ వలస వెళ్లారు ఇది రికార్డ్ ఇది ఆత్మగౌరవనికి ప్రతీక...



మేడి పాపన్న మాదిగ వీూూ రాష్ట్ర అధ్యక్షులు.

ఒక దళిత మాదిగ బిడ్డను సినీ రంగం మొత్తం అవ మానించింది తన ప్రతిభతో దేశవ్యాప్తంగా హీరో అని నిరూపించాడు కట్ చేస్తే భారత రాజ్యాంగాన్ని పట్టుకొని ఆయన చిత్రపటంతో ఎన్నికల ప్రచారం చేస్తే తమిళ ఓటరు ప్రజలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చిన ఓటు అనే ఆయుధం మరియు రాజ్యంగం ఇచ్చిన ఆయుదం రాజ్యాధికారం మన అంతిమలక్ష్యం అని ఓ దళిత మాదిగ బిడ్డను తమిళ ప్రజలు ముఖ్యమంత్రి పదవిలో అధిక మెజారిటీతో కూర్చోబెట్టారు అదే ఓటుతో మీ మా రాష్ట్రాల్లో మన ఓటు ద్వారా దళితులను మనం ముఖ్యమంత్రులను చేయటలో కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వీూూ జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులతో పాటుగా రాష్ట్ర మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. తెలంగాణ







తమిళనాడులో తొలిసారి పోటీలోనే చరిత్రాత్మక విజయం సాధించన మాదిగ జాతి ముద్దుబిడ్డ విజయ్ గారికి హృదయపూర్వక అభినందనలు
గంట సుదర్శన్ మాదిగ
డా బాబు జగ్జీవన్ రామ్ డా బిర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్
జై మాదిగ
జై మేడి పాపన్న






RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అవమానాన్ని ఎందుకు సహించాలి?



భారతదేశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏప్రిల్ 23న మరొకసారి అవమానించారు. ఇండియాను నరకకూపమన్నారు. తర్వాత అంతా షరా మామూలే. భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్, అమెరికా అధ్యక్షునికి సరైన సమాచారం లేనందున అట్లా మాట్లాడారంటారు. ఆ వ్యాఖ్యలు ఉచితమైనవి కావంటారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎంత ఉత్కృష్టమైనవో చెప్తారు. అటు ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం అధికారులు తమ దౌత్య నైపుణ్యాన్నంతా ఉపయోగించి సర్ది చెప్తారు. ప్రధానమంత్రి మోడీ మాత్రం స్వయంగా ఏమీ స్పందించరు. అంతా షరా మామూలే. ట్రంప్ అవమానించటం, రెండు దేశాల అధికారుల సర్దుబాటు ప్రయాసలు. మోడీ మౌన దీక్ష అన్నీ ఈసరికి షరా మామూలు అయిపోయాయి. ట్రంప్ మొదటిసారి అధికారానికి వచ్చినప్పుడు ఈ ధోరణి లేదు. రెండవసారి నుంచి మారిపోయింది. అదే విధంగా భారత ప్రధాని స్పందించకుండా అటువంటి అవమానాలను భరించటం కూడా. ట్రంప్ మాటల కన్నా కూడా లేదా అందుకు తక్కువ కాకుండా, మోడీ మౌనాలు దేశ ప్రజలకు ఆశ్చర్యాన్ని, బాధను కలిగిస్తున్నాయి. ట్రంప్ అహంభావానికి, అసభ్యతకు కారణాలు తెలిసినవే. అందువల్ల ఇతర దేశాల పట్ల కొంత తక్కువ భావం ఉండటం సహజమే. కాని అటువంటి ఆధిక్యతా భావాన్ని ఇంతకు ముందటి అధ్యక్షులు ఆంతరంగికంగా వ్యక్తపరచటం తప్ప బయటకు మాట్లాడటం జరిగేది కాదు. అట్లా మాట్లాడకపోవటమన్నది పరస్పర సంబంధాల దౌత్యనీతికి, సభ్యతకు సంబంధించిన మాట. కాని ట్రంప్ అందుకు అతీతుడైన అహంభావి. ఆయనలో గల అనేక అవలక్షణాలలో ఇది కూడా ఒకటి. దీనిని ఆయన భారతదేశం విషయంలోనే కాదు, చివరకు తమకు అతి సన్నిహితమైన యూరోపియన్ రాజ్యాలపట్ల కూడా చూపుతుండటం తెలిసిందే. ఇతర దేశాలపట్ల సరేసరి. తను అధికారానికి వచ్చిన కొత్తలో టారీఫ్‌లను విపరీతంగా పెంచి, వాటిని తగ్గించాలంటే ఆయా దేశాలు తమతో రాజీకి రావాలన్నారు. టారీఫ్ భారానికి భయపడిన దేశాలు చర్చల కోసం వర్తమానాలు పంపుతుండగా ట్రంప్ అన్న ఒక మాట యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతపరచింది. ముద్దాడటానికి లైన్లు కడుతున్నాయన్నారాయన. అమెరికా వంటి అగ్రరాజ్యపు అధ్యక్షుడే కాదు, ఏ దేశ నాయకుడైనా అంత నీచంగా మాట్లాడగలడని ఊహించగలమా? తన సభ్యత అటువంటిది. వ్యక్తిత్వ స్థాయి అటువంటిది. అయితే ఇదంతా తాను బలహీనురని భావించే వారి పట్ల చూపుతూ వస్తున్న ధోరణి మాత్రమే. రష్యా, చైనాల పట్ల అటువంటి దుస్సాహసానికి ఆయన ఎన్నడూ పాల్పడకపోవటం గమనించదగ్గది. వాస్తవానికి ఇండియా బలహీనమైన దేశం ఎంతమాత్రం కాదు. సువిశాలమైనది. ప్రపంచంలోని అత్యంత ప్రాచీనమైన నాగరికతలలో ఒకటి. జనసంఖ్యలో అగ్రస్థానానికి చేరింది. గణనీయమైన సహజవనరులు, పలు నైపుణ్యతలుగల మానవవనరులు విస్తారంగా ఉన్నాయి. చాలా పెద్ద మార్కెట్లున్నాయి. ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలలో అయిదవ స్థానంలో ఉంది. అందువల్లనే ఇండియాతో ఆర్థిక సంబంధాలకోసం, ఇక్కడి మార్కెట్లలో ప్రవేశం కోసం అమెరికా తహతహలాడుతున్నది. మరొకవైపు వరుసగా యూరోపియన్ యూనియన్ ఒక కూటమిగా, వివిధ యూరోపియన్ దేశాలతోపాటు కెనడా, ఆసియాన్ కూటమి, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌తో పాటు దక్షిణ అమెరికా దేశాలు, అరబ్ రాజ్యాలు ఇటీవలి కాలంలో వాణిజ్య ఒప్పందాలు చేసుకుండటాన్ని చూస్తూనే ఉన్నాము. ఇవిగాక సైనిక శక్తి తక్కువది కాదు. బలహీనమైనదిగా ఎవరైనా భావిస్తే అది వారి అవివేకం మాత్రమే అవుతుంది. అటువంటి అవివేకాన్ని ప్రదర్శిస్తున్న వ్యక్తి ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు ఒక్కరే కనిపిస్తున్నారు. భారతదేశపు శక్తియుక్తులు ఇక్కడి ప్రజలకు స్పష్టంగా తెలుసు. ప్రధాని మోడీకి, ఆయన ప్రభుత్వానికి కూడా తెలుసు. కాని ట్రంప్ అహంకారపూరితమైన, అసభ్యకరమైన ప్రగల్భాలు భారత ప్రజలకు ఆగ్రహం కలిగిస్తుండగా మోడీ మౌనం వహించటానికి కారణం ఏమిటన్నది ప్రశ్న. పైగా ట్రంప్ ఏదో ఒకసారి నోరుజారటం గాక తరచూ ఆ విధంగా మాట్లాడుతున్నప్పుడు. ఆ ధోరణికి ఏదో బలమైన కారణం ఉండే ఉండాలి. స్వయంగా మోడీకి అభిమానవంతుడు, తగినంత అహంభావి అనే పేరున్నది. అటువంటి స్థితిలో ఆయన మౌనం మరింత ఆశ్చర్యకరమవుతున్నది. కొన్ని విషయాలైతే స్పష్టంగానే కనిపిస్తున్నాయి. అమెరికా దాదాపు అన్ని రంగాలలో అగ్రరాజ్యం. ఆర్థికం, పెట్టుబడులు, వాణిజ్యం, పరిశ్రమల ఏర్పాటు, సాంకేతిక విజ్ఞానం వంటివి ఒక వైపున్నాయి. డీలిమిటేషన్ బాటలోనే 'జమిలి' ఎన్నికలు? భారత దేశం ఆర్థికంగా ప్రస్తుత స్థాయి నుంచి ముందుకు పోవాలంటే ఈ రంగాలలో అమెరికా సహకారం అవసరం. మరొకవైపు చూసినట్లయితే చైనా, పాకిస్థాన్‌లతో రక్షణ సమస్యలు ఉన్నందున అమెరికా నుంచి సైనికంగానే గాక రాజకీయంగా కూడా మద్దతు కావాలి. అది గాక, అమెరికాలో భారతీయులు భారీ సంఖ్యలో ఉద్యోగ వ్యాపారాల నుంచి విద్యాభ్యాసం వరకు వేర్వేరు రంగాలలో ఉన్నారు. వీటి దృష్ట్యా అమెరికాతో సన్నిహిత సంబంధాల కోసం భారత ప్రభుత్వాలు గత సుమారు 30 సంవత్సరాలుగా మోడీ కన్న ముందు కాలం నుంచే ప్రయత్నిస్తున్నాయి. అదే విధానాన్ని మోడీ కూడా కొనసాగిస్తున్నట్లు భావించవచ్చు. అంత వరకు అర్థం చేసుకోవచ్చు కూడా. కాని విషయం అంతటితో ఆగి ఉండటం లేదు. వ్యవహారాలు రెండు విధాలుగా అంతకన్న ముందుకు సాగి కనిపిస్తున్నాయి. ఈ కొత్త పరిణామాలు కారణంగానే, లేదా ఒత్తిడితోనే ట్రంప్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నట్లు, మోడీ ఈ విధంగా అవమానాలను భరిస్తున్నట్లు కనిపిస్తున్నది.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.




కురవి మండలకేంద్రంలో డిసిసిబి బ్యాంక్ ను ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ తదితరులు...

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఓల నియామకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %లౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా**

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %బాశ్రీంశీ =ఝుల% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# శీర్షిక: ప్రజల మనిషి - వేముల వీరేశం గారి సేవా ప్రస్థానం



నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారి దినచర్య ప్రజాసేవతోనే మొదలై ప్రజాసేవతోనే ముగుస్తుంది. నియోజకవర్గమే ఆయన కార్యక్షేత్రం, ప్రజల సమస్యల పరిష్కారమే ఆయన అజెండా.

**1. రోజువారీ పర్యటనలే బలం**

తెల్లవారుజామునే నిద్ర లేచిన వెంటనే ఆయన దినచర్య విజిటర్స్‌తో మొదలవుతుంది. ఉదయం 9 గంటల నుండి నియోజకవర్గ పర్యటనకు బయలుదేరడం వీరేశం గారి అలవాటు. శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించడం నుంచి, వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం, ప్రజలతో ముడిపడి ఉన్న ప్రతీ విషయంలో అధికారులను ఆదేశించడం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు, ఈదురు గాలులకు పైకప్పు ఎగిరిపోయిన పేదోడి గుడిసె దగ్గరకు వెళ్లే వరకు ప్రతి చోటా ఆయన ఉంటారు. కార్యకర్తల ఇంట్లో జరిగే కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయన ప్రత్యేకత. ఏ రోజు చూసినా నియోజకవర్గంలో ఏదో ఒక చోట, ఏదో ఒక మూల ఆయన కనిపిస్తూనే ఉంటారు. పేదోడి, ఉన్నోడి, లేనోడి బాధలు వింటూనే ఉంటారు.

**2. సమస్యలకు స్పాట్‌లోనే పరిష్కారం**

నిన్న ఉదయం నోముల, చందుపట్ల ×ఖూ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుల పక్షాన నిలబడ్డారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు చుక్కలు చూపించి, గట్టి హెచ్చరికతో గాడిలో పెట్టారు.

12 గంటల తర్వాత 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' నియోజకవర్గ స్థాయి మీటింగ్‌లో పాల్గొని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. వారికి ప్రజా పాలన గురించి వివరించారు. లంచ్ టైంలో పిట్టంపల్లి ఫార్మా కంపెనీలో ప్రమాదవశాత్తు మరణించిన చిన్న కాపర్తి గ్రామ వాసి బాలకృష్ణ కుటుంబం కోసం 3-4 గంటలు కంపెనీ యాజమాన్యంతో పోరాడి కోటి యాభై లక్షల రూపాయల పరిహారాన్ని అతని కుటుంబ సభ్యులకు అందేలా ఒప్పించారు. అటు తర్వాత సాయంత్రం సీఎంతో జరిగిన విప్‌ల మీటింగ్‌కు హాజరయ్యారు. ఈరోజు తేదీ 03-05-2026 నాడు ఉదయం హైదరాబాద్‌లో నియోజకవర్గానికి సంబంధించిన పెళ్లిళ్లు, శుభకార్యాలకు హాజరయ్యారు. చందుపట్ల ×ఖూ సెంటర్‌లో ధాన్యం తడిస్తే స్వయంగా వెళ్లి పరిశీలించారు. "తడిచిన ధాన్యం కొనిపిస్తా" అని రైతులకు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. అటునుండి చీమలగడ్డలో కొందరు నిరుపేదల ఇళ్ల రేకులు ఎగిరిపోతే వెంటనే బాధితులను పరామర్శించి తక్షణ సాయం అందించారు. "ప్రకృతి బాధ పెట్టినా, మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత నాది" అని భరోసా ఇవ్వడమే కాకుండా "త్వరలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తాను" అని హామీ ఇచ్చారు. వర్షానికి సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలకు వెంటనే సహాయం చేయడం ఆయన మానవత్వానికి నిదర్శనం. ఏ స్థాయి అధికారి అయినా అక్కడికక్కడే ఆదేశించి పనులు చేయించడం ఆయన పనితీరు.

**3. నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు**

ప్రోటోకాల్‌కు దూరంగా, ప్రజలకు దగ్గరగా ఉండటమే ఆయన శైలి. ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం, విన్నవిస్తే స్పందించడం ఆయన నైజం. అవసరమైతే ప్రజలకు కష్టం వస్తే అర్ధరాత్రి అయినా అక్కడికి చేరుకోవడం వీరేశం గారికి అలవాటు. విప్‌గా ప్రభుత్వానికి, ఎమ్మెల్యేగా ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారు.

**4. సేవే పరమావధి**

రాజకీయాన్ని వృత్తిగా కాకుండా సేవగా భావించే నాయకుడు వీరేశం గారు. పదవి హోదా కన్నా ప్రజల కష్టం తీర్చడమే ముఖ్యమని నమ్ముతారు. అందుకే నకిరేకల్ ప్రజల నోట వినిపించే మాట - "మా ఎమ్మెల్యే మా ఇంటి మనిషి". నిరంతరం ప్రజల్లో ఉండటం, వారి కష్టనష్టాల్లో తోడుగా నిలవడం, తక్షణం స్పందించడం - ఇదే వేముల వీరేశం గారి సేవా పనివిధానం. ఈ రెండు రోజులు ఆయన్ని దగ్గరగా గమనిస్తే , ప్రజాసేవ పట్ల అయన తపన ఇంత కనిపించింది. నిత్యం అనుసరిస్తే ఆయన గురుంచి ఇంకెంత తెలుస్తుందో?

**అన్వేషనేత్రం ఎడిటర్**









**నకిరేకల్ నియోజకవర్గం**

నకిరేకల్ రైతు వేదికలో 'రైతు వార్షికోత్సవం' - పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు వార్షికోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ పథకాల మరియు వాటి అమలు తీరును రైతులకు వచ్చే రాయితీలు బ్యాంక్ లోన్స్ వారికీ వివరించారు. రైతుల సంక్షేమం వ్యవసాయ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సి ఎమ్ రేవంత్ రెడ్డీ ఆదేశాల తో క్యాబినేట్ మంత్రుల సహకారంతో రైతులను అన్నివిదాల ఆదుకొంట్ వారి సంక్షేమం కోసం మా కాంగ్రెస్ పూర్తిగా కట్టుబడి ఉంది. ప్రతి ఎకరాకు సాగునీరు, సకాలంలో ఎరువులు, మద్దతు ధర కల్పించే బాధ్యత మాది" అని ఎమ్మెల్యే వీరేశం గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజలు ప్రజా ప్రతి నిధులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సతీష్ జన్మదిన వేడుకలు



**అన్వేషనేత్రం,వేములపల్లి మే 4:**

వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు మెరుగు సతీష్ జన్మదిన వేడుకలు సోమవారం గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆమనగల్లు గ్రామ పెద్దలు పాల్గొని కేకు కట్ చేసి టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగు జానీ, బిక్షమచారి,వల్లంపట్ల సుధాకర్, శ్యామ్,నర్సయ్య,అంబేద్కర్, ప్రమోద్, ముండ్ల సైదులు,ప్రవీణ్,సురేష్, జగదీష్,ప్రసన్న,శాంతి, మహేష్,అరవిందు,మధు,సైదులు,గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు.




ారేపు 05-05-2026 , మంగళవారం రోజున గౌరవ మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ గారి పర్యటన వివరాలు:-...లి

ఉదయం 10:30 నిమిషాలకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల రైతు వారోత్సవాల లో మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు

ఉదయం11:00 గంటలకు మెదక్ పట్టణంలోని ఏఎంసి వద్ద వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు

మధ్యాహ్నం 12:30 నిమిషాలకు రామయంపేట్ పట్టణంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారు

మధ్యాహ్నం 1:30 నిమిషాలకు నిజాంపేట్ మండలం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారు

కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిస్ట్రక్ పాత్రికేయ మిత్రులు హాజరు కావాల్సిందిగా కోరనైనది.

జారీ చేసిన వారు:
ఎమ్మెల్ క్యాంప్ ఆఫీస్
మెదక్

## డీజీపీ స్థాయికన్నా గొప్పది --- తల్లి ఆశీర్వాదం
## భావోద్వేగంతో నిండిన డీజీపీ క్షణాలు వైరల్



**హైదరాబాద్( న్యూస్)**

రాష్ట్ర డీజీపీ తన తల్లిని కలుసుకున్న క్షణాలు... కేవలం కుటుంబ సన్నివేశం కాదు, హృదయాన్ని కదిలించే జీవిత సత్యం. నవంబర్ నుంచి జనవరి వరకు మరణంతో పోరాడిన తల్లి... ఇప్పటికీ మంచానికే పరిమితమైన పరిస్థితి. కానీ ఆ బలహీనమైన శరీరంలో ఒక అద్భుతమైన శక్తి ఉంది --- తన కొడుకు రాష్ట్ర డీజీపీగా ఎదిగిన ఘట్టాన్ని చూడాలనే తపన! అదే తపన... అదే కోరిక... ఆమెను మళ్లీ నిలబెట్టింది. డీజీపీ తన తల్లి వద్దకు వెళ్లి ఆశీర్వాదాలు తీసుకున్నప్పుడు, అక్కడ కనిపించిన దృశ్యం కన్నీళ్లు తెప్పించేలా ఉంది. తల్లి కళ్లలో గర్వం... ఆనందం... ఆశీర్వాదం కలిసిపోయాయి. "ఈ స్థాయికి రావడం కన్నా, నా తల్లి ఆనందం చూడటం గొప్పది" అని డీజీపీ భావోద్వేగంగా అన్నారు. ఆమె చిరునవ్వు... ఆయన విజయానికి అసలైన బహుమతి. ఈ ఘటన ఒక నిజాన్ని మరోసారి గుర్తుచేసింది --- పదవులు, ప్రతిష్టలు అన్నీ తాత్కాలికం... కానీ తల్లి ఆశీర్వాదం శాశ్వతం!






ప్రభుత్వ ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం వరాల జల్లు
రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు రూ. 6,000 కోట్లు విడుదలకు నిర్ణయం
పీఆర్సీ నివేదిక ప్రకారం ఫిట్‌మెంట్‌పై త్వరితగతిన నిర్ణయం
జూన్ 1లోపు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు జారీ
ఉద్యోగ సంఘాలతో సుదీర్ఘ భేటీలో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు.





ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,హాలియా మున్సిపాలిటీ నందు పేరూరు మేజర్



ా1 మైనర కాలువని సందర్శించి కాలువకు ఇరువైపులా రోడ్లు వేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని హర్షంవ్యక్తం చేశారు
స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవర్ రెడ్డి గారు

# బీసీలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు పిలుపు



**నేరేడుచర్ల: మే 4 అన్వేషనేత్రం**

బీసీలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య శీలం రాంబాబుతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... మండల కమిషన్ కాలం నుంచి నేటి వరకు పాలకులు అనుసరిస్తున్న విధానాలను పరిశీలిస్తే, ఆ పార్టీలు బీసీలను కేవలం ఓటర్లుగా చూస్తున్నారే తప్ప భాగస్వాములుగా చూడటం లేదని స్పష్టం అవుతుందది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అదేది ఒక నినాదంగానే మిగిలిపోయిందని బీసీలకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వకపోవడం కుల గణన చేపట్టకపోవడం మహిళా బీసీ బిల్లు పేరుతో బీసీ మహిళలకు అన్యాయం చేయడం లాంటివి చూస్తుంటే పాలకుల యొక్క వైఖరి బయటపడుతుందని 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు బీసీల దశాబ్దాల కల అయిన " చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లు" అనే అంశాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని కేవలం సీట్లు పెంచడం మహిళా రిజర్వేషన్లను డిలిమిటేషన్ తో ముడి పెట్టడం ద్వారా బీసీలకు దక్కాల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం కావాలనే మరుగున పడేస్తోందన్న విషయంస్పష్టమవుతుందని బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించకుండా కుల గణన చేయకుండా చేపడుతున్న ఈ జన గణన ప్రక్రియ సామాజిక న్యాయానికి విరుద్ధమని జనగణనలో కుల గణన జరిపితే బిజెపి అడ్రస్ గల్లంతవుతుందని భయంతో వారు వెనకడుగు వేస్తున్నారని ఆయన యద్దేవా చేశారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్



**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 04 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# నల్లగొండలో అంజిరెడ్డి రెండో వర్ధంతి నిర్వహణ

**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం, మే 4 :**

సీపీఎం సీనియర్ నాయకుడు నన్నూరి అంజిరెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా సోమవారం నర్రా రాఘవరెడ్డి భవనంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం మాట్లాడుతూ, అంజిరెడ్డి తన జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన నాయకుడని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ, పంచరాయి పోరంబోకు భూముల విషయంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని అన్నారు. వ్యవసాయ కూలీలకు న్యాయమైన కూలి రేట్లు పెంచించేందుకు పోరాటాలు నిర్వహించి, పాలేరుల సంఘం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ఆయన ఎర్రజెండా సిద్ధాంతాలకు కట్టుబడి చివరి వరకు పనిచేశారని కొనియాడారు. ప్రజా సమస్యలపై, ముఖ్యంగా సాగు మరియు తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎస్ఎల్బీసీ ద్వారా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వాలు పేదల సమస్యలను విస్మరిస్తున్నాయని విమర్శిస్తూ, మత, కుల విభేదాలను రెచ్చగొట్టే విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల నాయకులు భీమగాని గణేష్, ఆకిటి లింగయ్య, దోంగరి వెంకన్న, పోకల శశిధర్, సంకోజు శరత్ బాబు, మైల సైదులు, సాహిద్ రఫీ, తేజావత్ నర్సింహా, కె. సైదులు తదితరులు పాల్గొన్నారు.



# గాలివాన ప్రభావం నల్గొండలో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని ఆదేశం

## మేయర్ బుర్రి చైతన్య- శ్రీనివాస్ రెడ్డి







**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం, మే 4:**

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, నిన్న సంభవించిన గాలివాన ప్రభావంతో నల్గొండ నగరంలో పలు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వెంటనే శుభ్రత పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేయడం జరిగింది. అలాగే రోడ్లు ఑ భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచనలను కూడా అధికారులు అమలు చేస్తున్నారు. చెట్ల కొమ్మలు విరిగిపడటం, ఫ్లెక్సీలు, బ్యానర్లు కూలిపోవడం, డ్రైన్లు మూసుకుపోవడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో నగర పారిశుధ్య పరిస్థితిని సమీక్షించేందుకు మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర ఈరోజు ఉదయం 36వ, 37వ డివిజన్లలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కమిషనర్ రోడ్ స్వీపింగ్, డ్రైన్లలో సిల్ట్ తొలగింపు, డోర్ టు డోర్ చెత్త సేకరణ వంటి కార్యక్రమాలను పరిశీలించారు. గాలివాన కారణంగా పడిపోయిన చెట్ల కొమ్మలు, ఫ్లెక్సీలు, బ్యానర్లను తక్షణమే తొలగించి రహదారులను శుభ్రపరచాలని ఆదేశించారు. అదేవిధంగా, నీరు నిల్వ అయ్యే ప్రాంతాలను గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని, డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని శానిటరీ సిబ్బందికి సూచించారు. అవసరమైతే యంత్రాల సహాయంతో బ్లాక్ అయిన డ్రైన్లను క్లియర్ చేయాలని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలోని ప్రధాన, ఉప డ్రైన్లను అత్యవసరంగా డిసిల్టింగ్ చేసి ముందస్తు చర్యలు చేపట్టాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రదీప్ రెడ్డి, శానిటరీ జవాన్లు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ఇన్ఫర్మేషన్ బై .మాదాసు నరసింహ

తేది:-

05-05-2026 మంగళవారం రోజున ఉదయం 11:00గంటలకు

విషయం:- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

వేదిక నార్కట్పల్లి పట్టణశీ లోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో రేపు అనగా 05-05-2026 మంగళవారం రోజున ఉదయం 11:00 గంటలకు మన ప్రియతమ నాయకులు..

ప్రభుత్వ విప్,గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్న గారు

నార్కట్పల్లి పట్టణంలోనే రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు కావున మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులను తీసుకొని సకాలంలో హాజరు కాగలరు కావున ఈ కార్యక్రమానికి సర్పంచులు,ఉప సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాండ్లు అధికారులు యూత్ కాంగ్రెస్,చీూఖ× నాయకులు హాజరు కాగలరు



ఇట్లు
వీరన్న యువసేన అధ్యక్షులు
మాదాసు నరసింహ

# భక్తుల విశ్వాసానికి ప్రతీక లింగమంతుల స్వామి జాతర

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం







**నల్లగొండ,అన్వేషనేత్రం, మే 5:**

నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ లింగమంతుల స్వామి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి జాతర ఉత్సవాల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. భక్తులకు దేవుని పట్ల భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే వేముల వీరేశం, "జాతర మహోత్సవాలు మన గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# -సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత: ప్రభుత్వ విప్ వేముల వీరేశంగారు-



**నకిరేకల్:**

నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్షించారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాల పర్యటన సందర్భంగా ప్రజలు అందజేసిన వినతిపత్రాలను జాగ్రత్తగా భద్రపరిచి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు.సమస్యలకు సత్వర పరిష్కారం చూపి, బాధితులకు న్యాయం చేయాలని స్పష్టమైన



ఆదేశాలు జారీ చేశారు."సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే మన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. ఏ సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా సత్వర పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలి" అని అధికారులకు ఎమ్మెల్యే వీరేశం గారు సూచించారు.

## విజయ్ విజయంతో ఓయూ లో విద్యార్థుల సంబరాలు...



తమిళనాడు ఎన్నికల్లో అంబేద్కర్, పెరియార్ లాంటి మహానీయుల సిద్ధాంత స్ఫూర్తితో ఎన్నికల్లో ఒంటరిగా నిలిచి విజయం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచిన సినీ నటుడు దళపతి విజయ్ మాదిగ బిడ్డ ఎమ్ జీ ఆర్ ఎన్ టీ ఆర్ సినీ ప్రముఖు ల తో పోల్చి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత తోను పోల్చుకొని జనం సంబరాలు చేసుకొంటేన్నారు ఈ అద్భుతమైన విజయాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ విద్యార్థులు నాయకులు సంతోషం తో స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ , ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. తాళ్ళ అజయ్ , ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నంద్రు నర్సింహా, ఓయు జేఏసీ నేత డా. యుగంధర్, ప్రశాంత్, దీఖీ ఓయూ అధ్యక్షులు శ్రీశైలం, మనోజ్, దీఖీ ఓయూ ఇన్చార్జి ఆరెకంటి శ్రీకాంత్, అన్సర్, శివాజీ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

# కురవి మండల కేంద్రంలో డి.సి.సి బ్యాంక్ ప్రారంభం!!

ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసి బ్యాంక్ సీఈవో.. శ్రీ నజీర్ సుల్తాన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్ ఈ బ్యాంక్ ప్రారంభంతో కురవి మండలంలోని రైతులు మహిళా సంఘాలు చిన్న వ్యాపారులు మరియు సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత దగ్గరగా, సులభంగా అందుబాటులోకి రానున్నాయి ఇకపై ఖాతాలు తెరవడం, రుణాలు పొందడం, పొదుపు పథకాలు ఉపయోగించుకోవడం వంటి సేవలు స్థానికంగా పొందే అవకాశం కలిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిలివేరు అనిల్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ డాక్టరు రాంచంద్రనాయక్ గారి ఆశీస్సులతో కురవిగ్రామ అభివృద్ధికి బ్యాంకింగ్ సేవలు కీలకమని, రైతులు మరియు మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు



ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం పెరగడం ద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. ప్రజలు బ్యాంకింగ్ సేవలను పూర్తిగా వినియోగించుకొని పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . కురవి మండల అభివృద్ధికి ఇది మరో ముఖ్యమైన అడుగు అని అందరూ హర్షం వ్యక్తం చేశారు.


## నూతన డిజిపి సివి ఆనంద్ గారిని కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి







తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ గారిని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ...రాష్ట్ర పోలీసు శాఖను సమర్థవంతంగా ముందుకు నడిపించాలని, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కీలకమని పేర్కొన్నారు. క్యాంపస్‌లలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో పోలీసుల పాత్ర కీలకమని అన్నారు. నూతన డీజీపీ సీవీ ఆనంద్ నాయకత్వంలో




రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బరిగెల రాజు, మోతే ప్రవీణ్, కిషోర్, శ్రీధర్, చరణ్, రాజేందర్, రాము, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రి మాదిగ – తల్లి బ్రాహ్మణ. విజయ్ పూర్వీకులది చిత్తూరు జిల్లా . మద్రాసు ప్రెసిడెన్సీ టైం కార్మికుడిగా తన తాత కన్యాకుమారికి వలస వెళ్లి అక్కడే సెటిల్ అయ్యారు . తదనంతరం తండ్రి చంద్రశేఖర్ గారు చైన్నై లో చదువుకుంటూ సినిమాలపై మక్కువతో స్క్రిప్ట్ రైటర్ గా సినీ జీవితం ప్రారంభించి అసిస్టెంట్ డైరెక్టర్ గా , డైరెక్టర్ గా ఉన్నా కుల భావంతో చంద్రశేఖర్ గారిని తొక్కేసి ఆయన సినిమాలను ఆడనివ్వకుండా చేసి చివరికి అప్పులు పాలు అయ్యేలా చేశారు . మళ్లీ ఆయన అసిస్టెంట్ డైరెక్టర్ గా వెనక్కి వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటూ వచ్చి ఆర్థికంగా కొంత నిలదొక్కున్నా తర్వాత కొన్ని సినిమాలకు డైరెక్షన్, నిర్మాత గా వ్యవహరిస్తాడు . విజయ్ ని సినిమాల్లోకి తీసుకొచ్చిన తర్వాత విజయ్ ని చూసి నవ్వారు . వీడు హీరో ఏంట్రా అని అవమానించారు . విజయ్ మొదట్లో పట్టించుకోకపోయినా నిదానంగా విజయ్ సినిమాలు ఆడటంతో చిన్నగా విజయ్ ఫోకస్ అయ్యాడు . అలా 20 ఏళ్లకు సినిమాల్లో రజినికాంత్ తో పోటీ పడే స్థాయికి ఎదిగాడు . ఈరోజు తమిళనాడు కే ఒక పెరియార్, కరుణానిధి, జయలలిత గారికా మించి అత్యంత జనాదరణ పొందిన ఒక శక్తిగా విజయ్ ఎదిగాడు . ముఖ్యమంత్రి అయిన అవ్వకపోయినా విజయ్ ఫాలోయింగ్ ముందు దేశమే వణుకుతుంది .

## విజయ డెయిరీ ఉత్పత్తులను వినియోగించండి

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పిలుపు





**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం, మే 4:**

నల్గొండలో ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు అందించాలనే లక్ష్యంతో విజయ తెలంగాణ డెయిరీ మరో అడుగు ముందుకు వేసింది. రవీందర్ నగర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన విజయ మిల్క్ పార్లర్‌ను సోమవారం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ---ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీ కల్తీ లేని, నమ్మకమైన పాల ఉత్పత్తులను అందిస్తూ ప్రజల ఆరోగ్యానికి కట్టుబడి ఉందన్నారు. మార్కెట్‌లో కల్తీ ఉత్పత్తులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు ప్రభుత్వ డెయిరీ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. విజయ డెయిరీ ద్వారా పాలు, నెయ్యి, పెరుగు, బాదం మిల్క్, పనీర్, ఐస్‌క్రీమ్‌లు, కోవా, బటర్‌మిల్క్, ఫుల్ క్రీం మిల్క్, టెట్రా ప్యాక్ పాలు, మిల్క్ కేక్, కీర్ మిక్స్ వంటి విభిన్న ఉత్పత్తులు తక్కువ ధరలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, ధర, విశ్వసనీయత ఈ మూడు లక్షణాలతో విజయ డెయిరీ ప్రత్యేకతను నిలబెట్టుకుంటోందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామగిరి అఖిల్ రావు, ఆల్లి సుభాష్ యాదవ్, ఆల్లి మల్లికార్జున్ యాదవ్, విజయ డెయిరీ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్, జిల్లా డిస్ట్రిబ్యూటర్ వి. రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు పి. సాయికుమార్ పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో ప్రజలకు సత్వర న్యాయం.

### ఎస్పీ శరత్ చంద్ర పవార్,ఐపీ ఎస్

**నల్గొండటౌన్,అన్వేషనేత్రం, మే 4:**

జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజలకు న్యాయం చేరువ చేసే వేదికగా నిలిచింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్వయంగా హాజరై వివిధ మండలాల నుంచి వచ్చిన సుమారు 35 మంది బాధితుల ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విన్న ఎస్పీ, వాటిని సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు చట్టపరంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా న్యాయం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రతి పౌరుడు భయపడకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, న్యాయం, వేగం పాటిస్తున్నామని అన్నారు. గ్రీవెన్స్ డే వంటి కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖపై ప్రజల నమ్మకం పెరుగుతుందని, ప్రజలతో సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. అందిన ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులో విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



## పశువుల అక్రమ రవాణా నిరోధానికి కఠిన చర్యలు

### శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం మే 4:**

నల్లగొండ జిల్లాలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. అక్రమంగా పశువులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ సబ్‌డివిజన్ పరిధిలో బజరంగ్ దళ్, గోసంరక్షణ సమితి, బీజేపీ యువమోర్చా సభ్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల రవాణాకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలపై వివరించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రాత్రింబగళ్లు





వాహనాలను తనిఖీ చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. పశువుల అక్రమ రవాణా చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఇది మూగజీవాల పట్ల క్రూరత్వానికి దారితీస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జంతువుల పట్ల క్రూరత్వ నివారణ చట్టం, భారతీయ న్యాయ సంహిత చట్టాల కింద కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, నిర్ధారించని సమాచారాన్ని పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. పశువుల అక్రమ రవాణా గురించి



సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడుతూ, సామాజిక సామరస్యాన్ని నిలబెట్టే దిశగా పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు, సైదా బాబు, కార్పొరేటర్ వంగూరి నవ్య రాఖీ తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



# భువనేశ్వర్‌ను టీమ్ఇండియాలోకి తీసుకోవాలి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు?? స్టార్ పేసర్? భువనేశ్వర్? కుమార్? ఈ ఐపీఎల్? సీజన్?లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అత్యుత్తమ ఫామ్?తో ఆడుతూ ప్రతి మ్యాచ్?లో కనీసం ఒకట్రెండు వికెట్లు పడగొడుతున్నాడు. కీలక సమయాల్లో పరుగులు కట్టడి చేస్తూ మళ్లీ పాత భువీని గుర్తుచేస్తున్నాడు. అలా ప్రస్తుత సీజన్?లో అతడు జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ క్రమంలో అతడిపై ప్రశంసలు కురుస్తున్నాయి. తాజాగా భువీ ఫామ్?పై భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. భువీ పేరును టీ20 జట్టుకు పరిశీలించాలని అన్నాడు. ఈ మ్యాచ్ తర్వాత క్రిక్‌బజ్ చర్చలో పాల్గొన్న సెహ్వాగ్ భువనేశ్వర్? కమ్?బ్యాక్ గురించి సెలక్టర్లు ఆలోచించాలని సూచించాడు. "భువనేశ్వర్ ఈ సీజన్?లో? అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. అతని బౌలింగ్ చూడటం నిజంగా ఆనందాన్నిచ్చింది. మళ్లీ మనకు పాత భువనేశ్వర్? కనిపిస్తున్నాడు. అతని బౌలింగ్‌లో పదును ఉంది. ప్రతి మ్యాచ్‌లోనూ 2 నుంచి 3 వికెట్లు తీస్తున్నాడు. తాజా మ్యాచ్?లో కూడా 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్?లో ఆర్సీబీకి విజయావకాశాలు దగ్గర చేశాడు. అందుకే అతడికి 35ఏళ్లా, 36 ఏళ్లా అనేది చూడవద్దు' 'ఇంత బాగా బౌలింగ్ చేస్తుంటే టీ20లో కమ్‌బ్యాక్ ఇవ్వాల్సిందే. సెలెక్టర్లు దీని గురించి ఆలోచించాలి. భువీ ఒకట్రెండు కాదు దాదాపు అన్ని జట్లపై రాణిస్తున్నాడు. టాప్ క్వాలిటీ బ్యాటర్లపై అతను పైచేయి సాధిస్తున్నాడు. అందుకే అతడి బౌలింగ్ చూస్తే ముచ్చటేస్తుంది. అతడు బుమ్రాతో కలిస్తే టీమ్ఇండియా చాలా బలంగా మారుతుంది" అని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కాగా, ఈ? ఐపీఎల్?లో 9 మ్యాచ్‌లు ఆడిన భువనేశ్వర్ 17 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో ఉన్నాడు.





# ఆర్సీబీ అభిమానుల మండిపాటు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో గురువారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), గుజరాత్ టైటాన్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టు గెలుపొందగా.. తొలిసారి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ క్యాచ్ పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంలో అంపైర్‌తో విరాట్ కోహ్లీ వాగ్వాదం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఆర్‌సిబి ఇన్నింగ్స్‌లోని 8వ ఓవర్‌లో జరిగింది. అర్షద్ ఖాన్ వేసిన బంతిని రజత్ పాటిదార్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ వైపు కొట్టాడు. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న జాసన్ హోల్డర్, దాన్ని పట్టుకోవడానికి పరుగెత్తి స్లైడ్ చేశాడు. అయితే, హోల్డర్ పట్టుకున్న బంతిని వెంటనే నేలపై తాకింది. ఆన్-ఫీల్డ్ అంపైర్ సాఫ్ట్ సిగ్నల్ నియమం ఇప్పుడు అమలులో లేనప్పటికీ, థర్డ్ అంపైర్ కూడా దానిని 'అవుట్'గా ప్రకటించడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. క్రికెట్ లా 33.3 ప్రకారం, ఒక ఫీల్డర్ బంతిపై మాత్రమే కాకుండా తన కదలికలపై కూడా పూర్తి నియంత్రణ కలిగి ఉండాలి. ఫీల్డర్ బంతిని పట్టుకున్న తర్వాత జారుతున్నప్పుడు లేదా కింద పడుతున్నప్పుడు బంతి నేలను తాకితే, అది చట్టబద్ధమైన క్యాచ్‌గా పరిగణించరు. గతంలో యాషెస్ సిరీస్‌లో మిచెల్ స్టార్క్ ఇలాంటి క్యాచ్ పట్టినప్పుడు, దానిని 'నాటౌట్'గా ప్రకటించారు. ఆ సంఘటనను ప్రస్తావించిన ఇర్ఫాన్ పఠాన్, ఆకాష్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లు అంపైర్ నిర్ణయం పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే, టీవీ అంపైర్ భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. క్యాచ్ పట్టిన వెంటనే బంతి తన నియంత్రణలోకి వచ్చిందని, క్యాచ్ పూర్తయిన తర్వాతే స్లైడింగ్ జరిగిందని చెబుతూ జాసన్ హోల్డర్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు.

# థర్డ్ అంపైర్ నిర్ణయం సరైనదే

గుజరాత్ టైటాన్స్?తో మ్యాచ్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటీదార్ క్యాచౌట్ ప్రస్తుతం క్రీడావర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పాటీదార్ ఇచ్చిన క్యాచ్?ను అందుకునే ప్రయత్నంలో గుజరాత్ ఫీల్డర్ జేసన్ హోల్డర్ కింద పడ్డాడు. ఆ సమయంలో బంతి నేలను తాకినట్లు వీడియోలో కనిపించింది. అయితే థర్డ్ అంపైర్ దీనిని ఔట్?గా ప్రకటించడంతో వివాదం చెలరేగింది. దీనిపై ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు. తాజాగా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా దీనిపై మాట్లాడాడు.అశ్విన్ యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడుతూ, థర్డ్ అంపైర్ నిర్ణయంపై తన అభిప్రాయం షేర్ చేసుకున్నాడు. అంపైర్ నిర్ణయం సరైందేననిఅన్నాడు. అయితే ఆర్సీబీ తరఫున చూస్తే పాటీదార్? దురదృష్టవశాత్తు ఔటయ్యాడని అనిపిస్తుందని, అదే గుజరాత్ టైటాన్స్ తరఫున చూస్తే అది క్లియర్ ఔట్?గా కనిపిస్తుందని అన్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA





# ఓటీటీలోకీ ఎంట్రీ ఇచ్చిన రాకాస

యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో, నయన్ సారిక హీరోయిన్‌గా నటించిన హారర్ కామెడీ చిత్రం రాకాస ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. దర్శకురాలు మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో మంచి స్పందన అందుకున్న తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. చిన్న సినిమాగా వచ్చినప్పటికీ, మంచి నిర్మాణ విలువలు, వినోదాత్మక కథతో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'రాకాస' ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ వేదికగా నేటి నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు ఈ సినిమాను ఇంటి వద్దే ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. ఈ సినిమా హారర్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ మేళవింపుతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలతో కలిసి చూసేందుకు సరదాగా ఉండే కంటెంట్‌గా ఇది నిలుస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గందరగోళంలో పడేసేలా..జెట్లీ మూవీ

మత్తు వదలరా' సిరీస్ చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు రితేశ్ రానా. ఇప్పుడు సత్యతో కలిసి ఆయన రూపొందించిన సినిమా 'జెట్లీ'. ప్రజాపతి (అజయ్) వ్యాపారవేత్త. రూ.15 వేల కోట్ల బ్యాంకింగ్ స్కామ్‌కు పాల్పడి.. దేశం వదిలి దుబాయ్ పారిపోతాడు. దీంతో కేంద్ర హోం మంత్రి మేల్కోటి (శ్రీనివాస్ వడ్లమాని) అతన్ని అరెస్ట్ చేసి తిరిగి దేశానికి రప్పించే బాధ్యతను భారత ఇంటెలిజెన్స్‌కి అప్పజెప్తాడు. అయితే, అప్పటికే జజీరా సిండికేట్‌తో పాటు ఇంకొంత మంది శత్రువుల నుంచి తన ప్రాణాలకు ముప్పు ఉందని తెలియడంతో.. ప్రజాపతి స్వయంగా లొంగిపోయినట్లు నటించి, ఆ తర్వాత తప్పించుకోవాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. అతన్ని దుబాయ్ నుంచి కొచ్చికి ప్రత్యేక విమానంలో తీసుకొస్తుండగా.. ఆ స్కామ్‌లో భాగమైన మిగతా వ్యక్తులు తనని చంపేందుకు ఓ ప్రణాళిక రచిస్తారు. ఇలా భారత ఏజెంట్స్ నుంచి తప్పించుకోవాలని ప్రజాపతి.. అతన్ని చంపాలని శత్రువులు ప్రయత్నిస్తున్న తరుణంలో ఆ విమానంలోకి గతం మర్చిపోయిన స్థితిలో డాక్టర్ వేదవ్యాస్ (సత్య) పాత్ర ఎంట్రీ ఇస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు వేదవ్యాస్ ఎవరు? తన వల్ల ప్రజాపతి ఎస్కేప్ ప్లాన్ ఎలా తలకిందులైంది? ప్రజాపతి శత్రువుల్ని అతనెందుకు అడ్డుకున్నాడు? ఆఖరికి ఆ విమానం సేఫ్‌గా కొచ్చిలో ల్యాండ్ అయిందా? లేదా? ఈ కథలో ఏజెంట్ శివానీ రాయ్ (రియా సింఘా), సినీ సుడోకు ఆడుకునే వెన్నెల కిశోర్ పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. 'మత్తు వదలరా', 'హ్యాపీ బర్త్‌డే' సినిమాలు చూసిన వారికి రితేశ్ కామెడీ స్టైల్, తన చిత్రాల్లోని పాత్రలు ఎంత గమ్మత్తుగా ఉంటాయన్నది తెలిసే ఉంటుంది. ఈ 'జెట్లీ' కూడా పూర్తిగా అదే మీటర్‌లో సాగే టిపికల్ కామెడీ కథతో.. చిత్రమైన క్యారెక్టరైజేషన్లతో నిండి ఉంటుంది. ఈ కథంతా పూర్తిగా ఓ విమానంలోనే జరుగుతుంటుంది. బ్యాంకింగ్ స్కామ్‌కి పాల్పడిన ఓ బిజినెస్‌మ్యాన్‌ని ప్రాణాలతో చట్టం ముందు నిలబెట్టాలని రా ఏజెంట్స్.. అతన్ని దారిలోనే చంపేయాలని శత్రువులు.. వీళ్లందరి ప్రణాళికల్ని తారుమారు చేసే హీరో పాత్ర.. ఇలా లైన్‌గా చూసినప్పుడు కథంతా ఆసక్తిరేకెత్తించేలా అనిపిస్తుంది. కానీ, రితేశ్ దీన్ని తెరపై ఆవిష్కరించిన తీరే కాస్త గందరగోళంగా అనిపిస్తుంది.

# బాలయ్యతో సినిమాకు శేఖర్ కమ్ముల యత్నం?

టాలీవుడ్‌లో కొన్ని కాంబినేషన్ల గురించి మొదట వినగానే ఆశ్చర్యంగా అనిపిస్తాయి. కానీ అవి నిజమైతే మాత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించే అవకాశం ఉంటుంది. ఇప్పుడు అలాంటి అరుదైన కాంబినేషన్ గురించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. క్లాస్ సినిమాల దర్శకుడిగా పేరొందిన శేఖర్ కమ్ముల, మాస్ హీరో నందమూరి బాలకృష్ణతో సినిమా చేయబోతున్నారనే వార్త ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. శేఖర్ కమ్ముల సినిమాలు అంటే సహజత్వం, భావోద్వేగాలు, సమాజానికి సంబంధించిన అంశాలు ప్రధానంగా కనిపిస్తాయి. 'ఆనంద్', 'గోదావరి', 'హ్యాపీ డేస్' వంటి చిత్రాలతో ఆయన క్లాస్ దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'లీడర్' సినిమా ద్వారా రాజకీయ నేపథ్యంతో కూడిన కథను కూడా బలంగా చూపించారు. మరోవైపు బాలకృష్ణ అంటే హై వోల్టేజ్ యాక్షన్, గంభీరమైన డైలాగ్స్, మాస్ ఎలిమెంట్స్ గుర్తుకొస్తాయి. ఈ ఇద్దరి స్టైల్ పూర్తిగా భిన్నమైనప్పటికీ, అదే ఈ కాంబినేషన్‌పై ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల శేఖర్ కమ్ముల కథల ఎంపికలో కొత్త కోణాలను ప్రయత్నిస్తున్నారని టాక్. ఇక బాలయ్య కూడా వరుస విజయాలతో ఫామ్‌లో ఉండటంతో పాటు, కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా సమాజానికి సందేశం ఇచ్చే బలమైన కథలో నటించాలని ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో శేఖర్ కమ్ముల చెప్పిన ఒక పవర్‌ఫుల్ కథాంశం బాలయ్యను ఆకట్టుకుందని చెబుతున్నారు. ఈ సినిమా ఒక పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. ఇందులో బాలకృష్ణ ఒక వ్యవస్థను ప్రశ్నించే నాయకుడిగా లేదా సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగే పాత్రలో కనిపించవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. శేఖర్ కమ్ముల భావోద్వేగాల మేళవింపు, బాలయ్య శక్తివంతమైన తెరపైన ప్రెజెన్స్ కలిస్తే ప్రేక్షకులకు ఒక కొత్త అనుభవం లభించడం ఖాయం అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ అధికారికంగా ప్రకటిస్తే మాస్, క్లాస్ ప్రేక్షకులిద్దరినీ థియేటర్లకు రప్పించే శక్తి ఈ కాంబోకు ఉందని విశ్లేషకులు అంటున్నారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434